# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు



**WANTED** విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745



సంపుటి : 01 | సంచిక : 44 | వరంగల్ | శనివారం, 25 అక్టోబర్ 2025 | పేజీలు : 03


చారిత్రక శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంపై పాలకుర్తి వాణి డిజిటల్ దినపత్రికలో శుక్రవారం ప్రచురితమైన బకాయిల వసూలుపై నిర్లక్ష్య ధోరణి! అనే కథనానికి ఇంటెలిజెన్స్, నిఘా వర్గాలు ప్రత్యేకంగా ఆరా తీశాయి. ఈ కథనం నలుగురి నోట తీవ్ర చర్చనీఅంశంగా మారగా.. ఆలయ సిబ్బంది, అధికారులు తమలో ఎవరు సహకరిస్తున్నారు అనే విషయం తెలియక తలలు పట్టుకుంటున్నారు. మరోపక్క పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి సైతం ఆలయ వ్యవహారంలో జరుగుతున్న అంశంపై ఆరా తీశారు. అసలేం జరుగుతుందనే అంశం సమగ్రంగా తెలుసుకునే ఆమె చర్యలకు శ్రీకారం చుట్టారు.

*- పాలకుర్తి వాణి, ప్రత్యేక ప్రతినిధి*



### టెండర్ వ్యవహారాలపై నిఘావర్గాల

# ఆరా!

- వేలంపాటలో మరల బకాయిదారులే ప్రత్యక్షం
- చర్చనీయాశంగా మారిన పాత బకాయిల వసూళ్లు
- అసలు బకాయిదారుల వెనుక ఎవరి హస్తముంది?

2లో

## జూబ్లీహిల్స్‌లో ప్రచార హోరు

- ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న మంత్రి పొన్నం, టీపీసీసీ వైస్ చైర్మన్ ఝాన్సీ రెడ్డి

3లో.

## రెండేళ్లలో రూ.1,388 కోట్ల నిధులు తెచ్చా..

- సీఎం సహకారంతోనే సాధ్యమైంది..
- స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం

3లో.

## పరీక్షలపై ఫోకస్ పెట్టాలి

### *జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్*



**పాలకుర్తి వాణి, జనగామ :** జనగామ మండలం పెంబర్తిలోని మహాత్మా జ్యోతి రావు పూలే బిసి బాలుర గురుకుల పాఠశాలను జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ శుక్రవారం ఆకస్మికంగా సందర్శించారు. ముందుగా స్టాఫ్ రూమ్ కి వెళ్లి టీచర్ల అటెండెన్స్ రిజిస్టర్ ను పరిశీలించారు. పాఠశాల పరిసరాలను చూసి.. ఎప్పటి కప్పుడు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. అనంతరం టెన్త్ క్లాస్ తరగతి లోకి వెళ్లి విద్యార్థులతో పలు అంశాలపై మాట్లాడారు. పరీక్షలకు ప్రత్యేక కార్యాచరణ పెట్టుకొని.. ఇప్పటి నుండే ప్రిపేర్ అవ్వాలన్నారు. ఏ ఒక్క రోజు సమయం వృథా చేయకూడదన్నారు.


ప్రొ॥ మహేష్ సెల్: 8686764685

శ్రీ లక్ష్మి నరసింహ

ఫర్టిలైజర్, సీడ్స్ & పెస్టిసైడ్స్

మావద్ద : అన్ని రకముల హైబ్రిడ్ విత్తనములు మరియు పురుగుల మందులు, ఎరువులు లభించును

మొయిన్ రోడ్ గూడూర్

# టెండర్ వ్యవహారాలపై నిఘావర్గాల ఆరా!

- వేలంపాటలో మరల బకాయిదారులే ప్రత్యక్షం
- చర్చనీయాశంగా మారిన పాత బకాయిల వసూళ్లు
- అసలు బకాయిదారుల వెనుక ఎవరి హస్తముంది?



**పాలకుర్తి వాణి, ప్రత్యేక ప్రతినిధి:** చారిత్రక శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంపై పాలకుర్తి వాణి డిజిటల్ దినపత్రికలో శుక్రవారం ప్రచురితమైన బకాయిల వసూలుపై నిర్లక్ష్య ధోరణి! అనే కథనానికి ఇంటెలిజెన్స్, నిఘా వర్గాలు ప్రత్యేకంగా ఆరా తీశాయి. ఈ కథనం నలుగురి నోట తీవ్ర చర్చనీఅంశంగా మారగా.. ఆలయ సిబ్బంది, అధికారులు తమలో ఎవరు సహకరిస్తున్నారు అనే విషయం తెలియక తలలు పట్టుకుంటున్నారు. మరోపక్క పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి సైతం ఆలయ వ్యవహారంలో జరుగుతున్న అంశంపై ఆరా తీశారు. అసలేం జరుగుతుందనే అంశం సమగ్రంగా తెలుసుకునే ఆమె చర్యలకు శ్రీకారం చుట్టారు.

## మళ్లీ టెండర్ వేలం పాటలో వారే!

వాస్తవానికి పాత బకాయిలు చెల్లించకుండా దేవస్థాన ఆదాయానికి గండి కొడుతున్న టెండర్ దారులు గురువారం నిర్వహించిన వేలం వేలం పాటలో వారే ప్రత్యక్షమయ్యారు. బినామీ పేర్లతో సిండికేట్ గా మార్చేందుకు వారు ప్రయత్నాలు చేశారు. దేవస్థాన సిబ్బంది కూడా వారికి వత్తాసు పలుకుతుండడం విస్మయానికి గురిచేసింది. అసలు దేవస్థానంలో ఏం జరుగుతుందో అన్న విషయం అర్థం కాక కొత్తగా టెండర్ దాఖలు చేసిన పాటదారులు అయోమయానికి గురయ్యారు. అసలు దేవస్థానంలో ఇంతలా ఇతరత్రా చర్యలు కార్యక్రమాలు జరుగుతున్నాయని పాలకుర్తి పట్టణవాసులు గుసగుసలాడుతున్నారు. చారిత్రక సోమేశ్వరాలయాన్ని కాపాడి అభివృద్ధి చేసే వారే కరువయ్యారా అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## నువ్వంటే నేను.. నేనంటే నువ్వు!

టెండర్ పాత బకాయిదారుల ఆదాయం వసులపై అధికారులు, సిబ్బంది నిమ్మకు నీరత్తనట్లు వివరిస్తున్నారు. ఏళ్లుగా అలాగే ఉన్న ఉన్నతాధికారులు సైతం ఇప్పటివరకు జోక్యం చేసుకోలేదు. ఈ విషయంలో కొందరు అధికారులు టెండర్దారులకు సహకరిస్తున్నట్లు తెలుస్తోంది. ఎవరా అధికారులు? ఎవరా సిబ్బంది? అనేది తేలాల్సి ఉంది. ఏదేమైన పాత బకాయిల వసూళ్లపై కఠిన చర్యలు తీసుకోవాలని భక్తులు సైతం కోరుతున్నారు. ఏళ్లుగా పాత బకాయిలు పేరుకుపోవడంతో ఆలయ అభివృద్ధి కుంటుపడుతుందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బకాయిల పై ఈవో మోహన్ బాబును వివరణ కోరగ.. త్వరలోనే పాత బకాయి టెండర్దారుల వివరాలు నోటీసు బోర్డు లో పెడతామని సూచించారు. అవసరమైతే మరోసారి నోటీసులు అందజేస్తామని తెలిపారు.



# యూబీఐ సేవలు ప్రారంభం

**పాలకుర్తి వాణి, జనగామ :** కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ చేతుల మీదుగా శుక్రవారం నుంచి యూబీఐ శాఖ సేవలు ప్రారంభమయ్యాయి. కలెక్టర్ మాట్లాడుతూ.. బ్యాంకు సేవలను కలెక్టరేట్ దగ్గరగా ప్రారంభించినందుకు బ్యాంకు వారిని అభినందించారు. ప్రజలకు అందరికీ అందుబాటులో ఉంటాయని అన్నారు. జిల్లా అభివృద్ధిలో భాగంగా బ్యాంకులు యాక్టివ్ గా పాల్గొనాలని అన్నారు. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చీఫ్ జనరల్ మేనేజర్ భాస్కర్ రావు మాట్లాడుతూ బ్యాంకు సేవలను మరింతగా జనగామ ప్రజలకి అందిస్తామని తెలిపారు. రీజినల్ మేనేజర్ కమలాకర్ మాట్లాడుతూ బ్యాంక్ ఖాతాదారులకు మరిన్ని సేవలను అందిస్తామని అన్నారు. ఏజీఎం శ్రీరామ్, బ్యాంకు సిబ్బంది ఖాతాదారులు పాల్గొన్నారు.

# జిల్లా అధ్యక్షుడికి బీజేపీ నాయకుల పరామర్శ




**పాలకుర్తి వాణి, మహబూబాబాద్:** భారతీయ జనతా పార్టీ మానుకోట జిల్లా అధ్యక్షుడు వల్లబు వెంకన్న తల్లి పల్లబు లక్ష్మి ఇటీవల మృతి చెందారు. వారి స్వగ్రామమైన కేసముద్రంకు వెళ్లి పాలకుర్తి నియోజక వర్గానికి చెందిన భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో భాజాపా సీనియర్ నాయకులు దొంగరి మహేందర్, సుంకరనేని కోటేశ్వర్, బచ్చు సురేష్, కమ్మగాని శ్రీకాంత్, బొమ్మనబోయిన సుధాకర్ , మారం రవికుమార తదితరులు పాల్గొన్నారు.



# కొబ్బరి చిప్పల వేలంతో రూ.5.41 లక్షల ఆదాయం

- గత ఏడాది కంటే రూ.39,116 ఎక్కువ

**పాలకుర్తి వాణి, పాలకుర్తి టౌన్ :** జనగామ జిల్లా పాలకుర్తిలో శ్రీసోమేశ్వర లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో 2025-2026 సంవత్సరం కొబ్బరి చిప్పలు పోగు చేసుకునే హక్కు కోసం నిర్వహించిన బహిరంగ వేలం పాట ద్వారా రూ.5,41,116 దేవాలయానికి ఆదాయం వచ్చినట్లు ఆలయ ఈఓ సల్వాది మోహన్ బాబు తెలిపారు. శుక్రవారం ఆలయ కళ్యాణ మండపంలో సీల్ టెండర్ కం వేలంపాట నిర్వహించగా జఫర్గడ్ మండల కేంద్రం చెందిన తాటికాయల ఎల్లయ్య కొబ్బరి చిప్పలు పోగు చేసుకునే హక్కు కోసం రూ.5,41,116,లక్షల హెచ్చు పాట పాడి హక్కు దక్కించుకున్నారు. గత ఏడాది కంటే అదనంగా రూ.39,116 ఆదాయం వచ్చినట్లు ఈఓ తెలిపారు., కొబ్బరికాయలు పూజా ద్రవ్యములు అమ్ముకునే హక్కు (అభిషేకం, వాహన పూజ సామాగ్రి మినహాయించి), తలనీలాలు తీసుకొనుటకు ఎవరు టెండర్ షెడ్యూల్ కొనుగోలు చేయకపోవడంతో వాయిదా వేసినట్లు ఈఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ధర్మాదా శాఖ బోనగిరి ఇన్స్పెక్టర్ నిఖిల్, ఆలయ సూపర్డెంట్ కొత్తపల్లి వెంకటయ్య, పాటదారులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# నేడు ఢిల్లీకి సీఎం రేవంత్ రెడ్డి

**పాలకుర్తి వాణి, హైదరాబాద్ :** తెలంగాణతో పాటు రాజస్థాన్, ఛత్తీస్గడ్ డిసిసి అధ్యక్షుల ఎంపికను కాంగ్రెస్ అధిష్ఠానం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్నది. ఈ మేరకు తెలంగాణకు 22 మంది అబ్జర్వర్లను కూడా నియమించింది. సీనియర్ నాయకులకు ఏఐసీసీ సంస్థాగత ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ఈ బాధ్యతలను కట్టబెట్టారు. ఎలాంటి ఒత్తిళ్లకు తావులేకుండా నిర్ణయాలు తీసుకునేందుకు ఏఐసీసీలో సీనియర్ నాయకులను ఇన్చార్జిలుగా నియమించింది. ఈ క్రమంలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరోసారి ఢిల్లీ కి వెళ్లనున్నారు. శనివారం మధ్యాహ్నం మూడు గంటలకు ఏఐసీసీ కార్యాలయంలో మల్లికార్జున ఖర్గే అధ్యక్షతన జరగబోయే సమావేశంలో రాష్ట్రంలో డీసీసీ అధ్యక్షుల నియామకంపై ప్రధానంగా చర్చించబోతున్నట్లుగా తెలుస్తోంది. ఈ భేటీలో సీఎం రేవంత్తో పాటు పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్కుమార్ రెడ్డి పాల్గొంటారు.అయితే, ఈనెలాఖరున డీసీసీ అధ్యక్షులను ప్రకటించేందుకు ఏఐసీసీ కసరత్తు చేస్తోంది. మరోవైపు జిల్లా అధ్యక్ష పదవుల కోసం అశావహులు భారీగా దరఖాస్తు చేసుకున్నారు.




# ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

**పాలకుర్తి వాణి, పెద్దవంగర :** ప్రభుత్వం కల్లుగీత కార్మికులకు ఇచ్చిన హామీలను అమలుచేయాలని, ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదనీ, హామీలు అమలు చేయలేని పక్షంలో ముఖ్యమంత్రి, మంత్రుల ఇండ్లు ముట్టడిస్తామని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గౌని వెంకన్న అన్నారు. శుక్రవారం పెద్దవంగర పాత పోలీస్ స్టేషన్ ఆవరణలో జరిగిన కల్లుగీత కార్మికుల సంఘం పెద్దవంగర మండల మహాసభలో ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గౌని వెంకన్న మాట్లాడుతూ.. తమ సమస్యల పరిష్కారానికి అనేక సార్లు వినతి పత్రాలు ఇచ్చామన్నారు. రాష్ట్ర సలహాదారులు గునిగంటి మోహన్ మాట్లాడుతూ ప్రమాదాలు నివారించడానికి ప్రభుత్వం ఇస్తున్న కాటమయ్య రక్షణ కవచాలు ఏడాది గడిచినా ఇరవైవేలు మించలేదన్నారు. అనంతరం మండల నూతన కమిటీని ప్రకటించారు. మండల గౌరవ అధ్యక్షులుగా బొమ్మర వెంకన్న, గౌరవ సలహాదారులుగా బిసు యాదగిరి, అధ్యక్షులుగా ఆనపురం చంద్రమౌళి, ఉపాధ్యక్షులుగా బిసువీరయ్య, ప్రధాన కార్యదర్శిగా కొయ్యేటి యాకయ్య, సోషల్ మీడియా మండల కన్వీనర్ గా ఎరుకుల సమ్మయ్య, కోశాధికారి బొమ్మరి సోమయ్య, కమిటీ సభ్యులుగా మద్దెల గురువయ్య, ముత్యం సోమయ్య, తండాల సంపత్లను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు యమగాని వెంకన్న, తొర్రూరు మండల గౌరవధ్యక్షులు నల్లమాస శ్రీనివాస్, తొర్రూరు మండల ప్రధాన కార్యదర్శి దీకొండ మధు పాల్గొన్నారు.





# జూబ్లీహిల్స్‌లో ఝాన్సీ రెడ్డి ప్రచారం

**పాలకుర్తి వాణి, హైదరాబాద్ :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నవీన్ యాదవ్ గెలుపు కోరుతూ మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలిసి టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్, కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గం ఇన్చార్జి ఝాన్సీ రాజేందర్ రెడ్డి ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు.జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నేపథ్యంలో డోర్ టు డోర్ ప్రచారం చేపట్టారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని యూసుఫ్‌గూడా డివిజన్ పరిధిలో టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలిసి డోర్ టు డోర్ క్యాంపెయిన్ నిర్వహించారు. ప్రతి ఇంటిని సందర్శించి ప్రజలను కలుసుకొని కాంగ్రెస్ అభ్యర్థి గెలిపించాలని కోరారు. ప్రజల సమస్యలను పరిష్కరించగల సమర్థ నాయకుడు నవీన్ యాదవ్ అన్నారు. జూబ్లీహిల్స్ అభివృద్ధి కొనసాగాలంటే కాంగ్రెస్ పార్టీని గెలిపించడం ప్రజల బాధ్యత అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ట్రైకార్ చైర్మన్ బెల్లయ్య నాయక్ స్థానిక కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, యువజన కాంగ్రెస్ కార్యకర్తలు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



# రెండేళ్లలో రూ.1,388 కోట్ల అభివృద్ధి నిధులు తెచ్చా..

- సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో సాధ్యం
- స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి
- సీఎం చిత్రపటానికి పాలాభిషేకం




**పాలకుర్తి వాణి, స్టేషన్‌ఘన్‌పూర్ :** తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమంతో పాటు సామాజిక న్యాయానికి సీఎం రేవంత్ రెడ్డి పెద్ద పీట వేస్తున్నారని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు.స్టేషన్ ఘనపూర్ పట్టణ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలోని ఆర్ అండ్ బి, పంచాయతీ రాజ్ హ్యామ్ రోడ్ల అభివృద్ధికి మొదటి విడతలోనే 310కోట్లు మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి నియోజకవర్గ తరపున కృతజ్ఞతలు తెలుపుతూ సీఎం చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ రానున్న రెండు ఏళ్లలో అభివృద్ధి పనులను పూర్తి చేసి స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ రూపు రేఖలు మార్చనున్నట్లు తెలిపారు. నా ఆలోచన ఎల్లప్పుడూ నియోజకవర్గ అభివృద్ధి పైననే ఉంటుందని అన్నారు. నా ఆలోచనలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారం తోడవడం వల్లే నియోజకవర్గ అభివృద్ధికి ఇంత పెద్ద మొత్తంలో నిధులు మంజూరు సాధ్యం అవుతుందని వెల్లడించారు. ఎమ్మెల్యేగా ఎన్నికైన రెండు ఏళ్లలోనే 1388కోట్లు మంజూరు అయ్యాయని, ఇది సాధారణ విషయం కాదని అన్నారు. ఉమ్మడి జిల్లాలోనే ఇంత మొత్తం నిధులు ఏ నియోజకవర్గానికి మంజూరు కాలేదని పేర్కొన్నారు. వచ్చే రెండు ఏళ్లలో అభివృద్ధి పనులను పూర్తి చేస్తానని, ఇందుకు నియోజకవర్గ ప్రజల భాగస్వామ్యం, సహకారం అవసరమని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో పాటు సామాజిక న్యాయానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెద్ద పీట వేస్తున్నారని వెల్లడించారు. ఆదర్శవంతమైన పథకాలు అమలు చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి ఈ 5ఏళ్లతో పాటు వచ్చే 5 ఏళ్ళు కూడా ముఖ్యమంత్రి గా కొనసాగాలని ఆకాంక్షించారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమంలో దేశంలోనే ప్రథమ స్థానంలో నిలుస్తుందని అభిప్రాయపడ్డారు. బీజేపీ, బీఆర్ఎస్ ఎన్ని పసలేని విమర్శలు చేసినా దేశంలో బిసి రిజర్వేషన్ల అమలు జరిగితే దాని పూర్తి క్రెడిట్ సీఎం రేవంత్ రెడ్డి దక్కుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మద్దతు ధర కోసమే కొనుగోలు కేంద్రాలు

### ఏఎంసీ వైస్ చైర్మన్ సాయి కృష్ణ



**పాలకుర్తి వాణి, కొడకండ్ల :** రైతులు పండించిన పంటలకు మద్దతు ధర కల్పించడం కోసమే ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారని కొడకండ్లవ్యసాయమార్కెట్ వైఎస్ చైర్మన్ ఈరెంటి సాయి కృష్ణ అన్నారు.కొడకండ్ల మండలంలోనిఏడునూతల గ్రామం లో ఏర్పాటుచేసిన ఐకెపి సెంటర్ల ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. మాట్లాడుతూ సన్నరకం వడ్లకు క్వింటాకు 500 రూపాయల బోనస్ ఇస్తున్నామని, రైతులకు ఏ ఇబ్బంది ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని కోరారు.రైతులు కొనుగోలు కేంద్రానికి నాణ్యమైన ధాన్యం తీసుకురావాలని సూచించారు. కొడకండ్ల మార్కెట్ పరిధిలోని, ప్రతి రైతుకు అందుబాటులో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రైతులకు అవసరమైన,గన్ని బస్తాలు. తాగునీటి సౌకర్యం, ఇతర సౌకర్యాలు ఏర్పాటు చేయాలని, ఎలాంటి అవకతవకలు జరుగకుండా చూసుకోవాలనీ ఐకెపి సెంటర్ నిర్వాహకులకు సూచించారు. గత ప్రభుత్వం మాటలకే పరిమితం అయ్యిందని, కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి చేస్తుందన్నారు. వ్యవసాయ మార్కెట్ యార్డులో రైతులకు మౌలిక వసతులతోపాటు మార్కెట్ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. కార్యక్రమంలో కొడకండ్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధరావత్ సురేష్‌నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి నూనె ముంతల సోమనర్సయ్య, కీసర సునీల్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి మూరారీశెట్టి అంజయ్య, మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి ఖలీమ్, కొడకండ్ల మాజీ సర్పంచ్ పసునూరి మధుసూదన్, కొడకండ్ల టౌన్ అధ్యక్షులు మసురం రవీందర్, AMC డైరెక్టర్లు వలబోజు రమేష్, బత్తుల వెంకన్న, నామాల ఈదయ్య, బానోత్ యాకుబ్, గ్రామ పార్టీ అధ్యక్షులు వెలికట్టె వెంకన్న, సోమారపు శ్రీకాంత్, యెన్నం శ్రీనివాస్, ఉప్పలయ్య, పనస శ్రీనివాస్, అందే మల్లేష్ అందే ఎల్లయ్య, నూతనగంటీ నాగరాజు, రాములు నాయక్, యూత్ నాయకులు వెంకన్న, సోషల్ మీడియా కోఆర్డినేటర్లు, మహిళా నాయకులు ఉమా, రైతులు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# జర్నలిస్టు సిద్దయ్య గౌడ్‌కు పరామర్శ



**పాలకుర్తి వాణి, జనగామ :** ఈ నెల 19న బచ్చన్నపేట మండలం ఆలింపూర్ గ్రామ బస్టాండ్ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొంది వారి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న సీనియర్ జర్నలిస్టు మారగోని సిద్దయ్య గౌడ్ ను శుక్రవారం రోజున కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి బూడిద గోపి గౌడ్, కల్లుగీత కార్మిక సంఘం జనగామ జిల్లా కార్యదర్శి బాల్నే వెంకట మల్లయ్య గౌడ్ కలిసి ప్రమాద ఘటన వివరాలు తెలుసుకొని పరామర్శించారు. వృత్తి నిర్వహణలో భాగంగా జనగామ నుంచి చేర్యాలకు వెళుతున్న సమయంలో కుక్క అకస్మత్తుగా రోడ్డుకు అడ్డంగా రావడంతో జరిగిన ఈ ప్రమాదంలో సిద్దయ్య గౌడ్ కు పక్కటెముకలు విరిగినాయి అలాగే చేతులకు కాళ్లకు గాయాలైనాయి. కనీసం రెండు నెలలు రెస్ట్ తీసుకోవాలని డాక్టర్లు సూచించారని తెలిపారు.ఈ సందర్భంగా బూడిద గోపి మాట్లాడుతు సిద్ధన్న త్వరగా కోలుకొని ప్రజారంగంలోకి రావాలని వారి సేవలు పత్రికా రంగానికి ప్రజా ఉద్యమాలకు అత్యంత అవసరం ఉన్నదని అన్నారు.

# నేడు నాగుల చవితి

**పాలకుర్తి వాణి, వరంగల్ :** సంతానం... సౌభాగ్యం... ఆరోగ్యం కోసం జరుపుకునే పండుగ నాగుల చవితి శనివారం మహిళలు వైభవంగా జరుపుకొనున్నారు. పుట్ట వద్దకు వెళ్లి నోములు నోచుకుంటారు. ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా పలు ఆలయంలో ని శ్రీ నాగేంద్ర స్వామి దేవాలయంలో నాగుల చవితికి ప్రత్యేక ఏర్పాటు చేయనున్నారు.

Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341